


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

మంగళవారం 30 డిసెంబర్ 2025 6 పేజీలు




# పొలిటికల్ హీట్..

- నాయకులకు స్థానిక పరీక్ష
- ప్రధాన పార్టీలకు సవాల్‌గా స్థానిక ఎన్నికలు
- వ్యూహాలు సిద్ధం చేసుకుంటున్న నేతలు
- అధికార పార్టీని వెంటాడుతున్న గ్రూపు రాజకీయాలు.






**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

స్థానిక ఎన్నికల హీట్ రోజు రోజుకు పెరిగిపోతుంది. తెలంగాణలో స్థానిక సంస్థల పదవీ కాలం ముగిసిన రెండేళ్లకు సర్పంచుల ఎన్నికలను ప్రభుత్వం నిర్వహించింది. కాగా 12 వేల పైగా గ్రామపంచాయతీలు ఉంటే 7 వేలకు పైగా స్థానాల్లో కాంగ్రెస్ గ్రామపంచాయతి సీట్లను గెలుచుకుంది. అయితే ఈ ఎన్నికలలో బీఆర్ఎస్ గట్టిగానే పోటీ ఇచ్చింది. కాగా బీజేపీ సైతం గ్రామ స్థాయిలో తమ సత్తాను చాటుకొని మునుపటి కంటే పల్లెలో మెరుగుపడిందని చెప్పవచ్చు. కాగా స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది అయితే అలా కుదరకుండానే సర్పంచి ఎన్నికలు నిర్వహించడంతో అధికార పార్టీకి భారీగానే నష్టం జరిగిందని చెప్పవచ్చు. 2లో

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన
# ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి పట్టణంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పట్టణంలోని పలు వార్డుల్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ స్పష్టం చేశారు. విద్యానగర్ పరిధిలోని వార్డ్ నెంబర్ 33, 34లలో జన్మభూమి రోడ్డుకు రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ రోడ్డు నిర్మాణంతో స్థానిక ప్రజలకు రాకపోకల సమస్యలు తొలగి, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గుతాయని తెలిపారు. అదే విధంగా 46వ వార్డు చోటా కసాబ్ గల్లీలో రూ.20 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు కూడా మహమ్మద్ అలీ షబ్బీర్ శంకుస్థాపన చేశారు. ఈ ప్రాంతం ఎన్నాళ్లుగానో మౌలిక వసతుల కొరతతో ఇబ్బందులు పడుతోందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దశలవారీగా అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతున్నామని అన్నారు. "కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో ఎక్కడా వెనక్కు తగ్గేది లేదు. పట్టణం అయినా, గ్రామం అయినా సమానంగా అభివృద్ధి జరగాలన్నదే మా లక్ష్యం. ప్రజల అవసరాలే ప్రభుత్వానికి (మిగతా 2లో)





# రాష్ట్రస్థాయి సైన్స్ ఫేర్‌ను విజయవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్




**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ ఆశిష్ సాంగ్వాన్ ఆధ్వర్యంలో జనవరి 7 2026 నుండి జనవరి 9 2026 వరకు జరుగు రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్, ఇన్స్పైర్ అవార్డ్స్ సంబంధించిన జిల్లా స్థాయి సమావేశము నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ, పోలీస్ డిపార్ట్మెంట్ మెడికల్ డిపార్ట్మెంట్ పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ మున్సిపల్ డిపార్ట్మెంట్ (మిగతా 2లో)

# గర్గుల్లో బాంబు కలకలం

## - నాటుబాంబు పేలి కుక్క మృతి - ఘటనపై పోలీసుల ఆరా

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో నాటు బాంబు పేలి కుక్క మృత్యువాత పడింది. ఈ ఘటనతో



గ్రామం ఉలిక్కిపడింది. సోమవారం రోజున మధ్యాహ్నం గర్గులు గ్రామం నుండి అర కిలోమీటర్ దూరంలోని ఒకరి పంట చేనులో నాటుబాంబును కుక్క నోటితో పట్టుకోవడంతో అది పేలి కుక్క మరణించిందని గ్రామస్తులు ఈ సందర్భంగా తెలియజేశారు కుక్క సహజంగా ఆహారం కోసం పంట పొలాలలో వెతుక్కుంటూ పోతున్న సందర్భంలో నాటు బాంబు తనకు తగిలి అది నోటితో పట్టుకోవడంతో పేలిందని సమాచారం ఈ సంఘటనతో గ్రామస్తులు ఉలిక్కి పడ్డారు. సమాచారం (మిగతా 2లో)

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి పట్టణంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ ప్రజల పక్షాన నిలిచిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం లో ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్యఅతిథిగా హాజరై,



అర్హులైన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూఅనారోగ్యం, ప్రమాదాలు తదితర కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగకరంగా మారిందని మహమ్మద్ అలీ షబ్బీర్ పేర్కొన్నారు. వైద్య చికిత్సల కోసం పెద్ద మొత్తంలో ఖర్చు చేయలేని నిరుపేదలకు ప్రభుత్వం అండగా నిలబడటం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రత్యేకత అని ఆయన అన్నారు. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి వారికి భరోసా ఇవ్వడమే కాంగ్రెస్ పార్టీ విధానం. అవసరమైన సమయంలో సహాయం అందించడమే నిజమైన పాలన" అని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా నిజమైన లబ్ధిదారులకు సహాయం అందేలా అధికారులు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కామారెడ్డి నియోజ



కవర్గంలోని పలు మండలాలు, పట్టణ ప్రాంతాల నుంచి వచ్చిన లబ్ధిదారులకు 50 లక్షలు 82 మంది బాధితులకు ఈ చెక్కులు అందించామని, భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎంఆర్ఎఫ్ మంజూరు అయ్యేలా తన వంతు కృషి కొనసాగిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కంచర్ల సర్పంచ్

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని కంచర్ల గ్రామ సర్పంచ్ అరుణ స్వామి యాదవ్ సోమవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన అరుణ స్వామి గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి,పార్టీ నాయకులు ఉన్నారు

## డిపో మేనేజర్ ను కలిసిన సర్పంచ్

**సూర్య బీబీపేట్**



సోమవారం నాడు కామారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ కార్యాల యం లో మేనేజర్ పి. దినేష్ కుమార్ ను బీబీపేట్ సర్పంచ్ ఎదుల్ల సద్విక సాయి నాథ్ కలసి బీబీపేట్ నుండి రాంరెడ్డి పల్లి కు బస్సు సౌకర్యం కల్పించి నందుకు కృతజ్ఞత తెలిపారు. అనంతరం మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. బీబీపేట్ నుండి హైదరాబాద్ కు వయా రామాయంపేట్ మీదుగా బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రజల సౌకర్యాలు మేరకు ఉప్పర్పల్లి, ఇస్సానగర్ గ్రామ ప్రజలకు సౌకర్యం ఉంటుందని సూచించారు. అంతేకాకుండా కామారెడ్డి నుండి బీబీపేటకు రాత్రి 7.30 నుండి 9.30 బస్సు సర్వీసును వేయాలని కోరారు. డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.

## పలు గ్రామాల్లో గొర్రెలకు నట్టల నివారణ మందుల పంపిణీ

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం లోని అంక్సాపూర్, పడగల్ గ్రామంలో గొర్రెలకు నాట్టల నివారణ మందులు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందినీ మండల పశు వైద్య వైద్యాధికారి డాక్టర్ సంతోష్ రెడ్డి తెలిపారు. ఇట్టి కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ ఉపసర్పంచ్ నేరళ్ల రాజేశ్వర్ ప్రారంభించారు. పడగల గ్రామంలో సర్పంచ్ నల్ల రాజు ఉపసర్పంచ్ నరేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పశు వైద్య అధికారి మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి నట్టల నివారణ మందులు త్రాగించుకోవాలని తెలిపారు. నట్టల మందులు తాగించని యెడల నట్టలు రక్తాన్ని పీలుస్తాయి కావున జీవాలు రక్తహీనతకు గురి అవుతాయి దీనివలన రోగాలకు గురి అవుతాయని శరీర ఎదుగుదల సరిగా ఉండకపోవడం వలన పునరుత్పత్తి తగ్గుతుంది. కావున నట్టాల నివారణ మందులు తప్పకుండా తాగించుకోవాలని వారు సూచించారు ఈ. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది పి సురేష్ , అబ్దుల్ జావిద్ దయానంద్ గోపాలమిత్ర పాల్గొన్నారు.

## అభ్యర్థులు ఎన్నికల వ్యయాలను సమర్పించాలి

**సూర్య వేల్పూర్**

మొన్న జరిగిన స్థానిక ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు సర్పంచ్, వార్డు సభ్యులు గెలుపొందిన వారు అలాగే గెలుపొందని వారు అందరూ ఎన్నికల వ్యయాలను స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో డిసెంబర్ 31 తేదీలోపు సమర్పించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి బాలకిషన్ తెలిపారు. ఎక్స్పెండచర్ అబ్జర్వర్ గారి ఆదేశాల మేరకు ఇట్టి విషయాన్ని తెలియపరుస్తున్నామని అన్నారు. అభ్యర్థులు ఖర్చులు వివరాలను మూడు సెట్లుగా అందించవలసి ఉంటుందని అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గ్రామాల వారీగా సమర్పించాల్సిన అధికారులు ఎన్నికల ఖర్చు వివరాలను స్వీకరిస్తారని తెలిపారు. కావున ప్రతి అభ్యర్థి ఎన్నికల వ్యయాలను సమర్పించవలసి ఉంటుందని అన్నారు.

## ముందస్తుగా మాజీ సర్పంచ్ ల అరెస్ట్

**సూర్య రెంజల్**



మండలంలోని మాజీ సర్పంచ్ లను ముందస్తుగా అరెస్టు చేసినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. సోమవారం హైదరాబాదులో అసెంబ్లీ నిర్వహిస్తున్న సందర్భంగా మాజీ సర్పంచుల బిల్లులను చెల్లించాలంటూ చలో అసెంబ్లీ తరలి వెళ్లే కార్యక్రమంలో భాగంగా ముందస్తుగా అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు. అరెస్ట్ చేసిన వారిలో మాజీ సర్పంచ్ ఎకర్ పాషా, నాయకులు రాఘవేందర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## మహిళా సంఘాలలో కొత్త సభ్యులను చేర్చాలి

**సూర్య రెంజల్**



మండలంలోని మహిళా సమైక్య సంఘాలలో కొత్త సభ్యురాలను చేర్చాలని ఐకెపి ఇన్చార్జ్ ఏపిఎం భాస్కర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మహిళా సమైక్య భవనంలో మహిళా సమైక్య అధ్యక్షురాలు ప్రమీల అధ్యక్షతన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. గ్రామాలలో కొత్తగా వచ్చిన కోడలను మహిళలను సంఘంలో సభ్యురాలుగా చేర్చాలని అన్నారు. శ్రీనిధి మరియు బ్యాంక్ లింకేజీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళ సంఘాల యొక్క ప్రాముఖ్యతను వారికి వివరించాలన్నారు. ఈ సమావేశంలో కార్యదర్శి సావిత్రి కోశాధికారి సునీత ఐకెపి సీసీలు శ్యామల, కృష్ణ, శివకుమార్, మని, పోశెట్టి, కంప్యూటర్ ఆపరేటర్ తస్లీమా, ఐకెపి సిబ్బంది, వివిధ గ్రామాల మహిళా సంఘాల సభ్యురాలు ఉన్నారు.

## ఎస్సైని సన్మానించిన తాడి బిలోలి సర్పంచ్

**సూర్య రెంజల్**



ఎస్సై చంద్రమోహన్ ను తాడిబిలోలి సర్పంచ్ డాక్టర్ తెలంగాణ శంకర్ ఘనంగా సన్మానించారు. రెంజల్ మండలంలోని పోలీస్ స్టేషన్లో ఎస్సైని సర్పంచ్ మర్యాదపూర్వకంగా కలిసి, పూలమాల శాలువతో ఎస్సైని సోమవారం ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా పోలీసుల సహాయ సహకారాలు అందించాలని కోరారు. గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా గ్రామ సర్పంచ్ గా సిసి కెమెరాలను ప్రధాన కూడలిల వద్ద ఏర్పాటు చేయాలని సర్పంచ్ కు ఎస్సై సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కుద్దూస్, గ్రామ నాయకులు అబ్బన్న, యోగేష్, రవీందర్ గౌడ్, సురేష్, తదితరులు ఉన్నారు.

## నీటి సమస్యకు పరిష్కారం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని ఆరవ వార్డులో నీటి సమస్య పరిష్కారానికి సర్పంచ్ ఆదేశాలతో పంచాయతీ కార్యదర్శి పరిష్కరించారు. నీటి సరఫరా చేసే పైపు లైన్లు జామ్ కావడం వల్ల నీటి సమస్య తలెత్తిందని దాన్ని పరిష్కారం చేసినట్లు సెక్రటరీ వినోద్ తెలిపారు. సర్పంచ్ ప్రోత్బలం మేరకు నీటి సమస్యకు పరిష్కారం దొరికిందని కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

## నీటి విడుదల కోసం వినతి పత్రం

**సూర్య బీబీపేట**



మండలం కేంద్రం లో పెద్ద చెరువు పూర్తిస్థాయిలో నిండినందున రైతుల కోరిక మేరకు యాసంగి పంటకు నీటి విడుదల కోసం ఇరిగేషన్ దోమకొండ, బీబీపేట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రవళిక కు స్థానిక సర్పంచ్ ఎదుల్ల సద్విక సాయినాథ్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## సర్పంచులను ముందస్తు అరెస్ట్

**సూర్య బీబీపేట**




బీబీపేట్ మండలంలో సోమవారం నాడు సర్పంచ్ సమస్యల కొరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమనికి ముందస్తు చర్యగా బీబీపేట్ మాజీ సర్పంచ్ తేలు లక్ష్మీ సత్యనారాయణ, సీతారాంపల్లి సర్పంచ్ నాంపల్లి లను ఉదయం ముద్దస్తూ అరెస్ట్ చేసి స్థానిక బీబీపేట పోలీస్ స్టేషన్ కు తరలించారు. వారు మాట్లాడుతూ గత తెలంగాణ ప్రభుత్వం లో చేసినటువంటి పనులకు గాను డబ్బులు రాకపోవడంతో ఈరోజు సర్పంచ్ ఫోరం పిలుపుమేరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం ఉన్నందున మమ్ములను ఉదయం అరెస్టు చేయడం జరిగింది.

# లిఫ్ట్ నీటిని విడుదల చేయాలని ప్రభుత్వ సలహాదారులు,ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య రెంజల్**

మండలంలోని రైతాంగానికి అలీ సాగర్ లిఫ్ట్ ద్వారా నీటిని విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు,ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోబిన్ ఖాన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కలిసి తెలిపారు. సోమవారం హైదరాబాదులోని ఎమ్మెల్యే స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలోని రైతాంగానికి రబీ పంటకు కావలసిన సాగునీరు ను అలీ సాగర్ లిఫ్ట్ ద్వారా విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేకు



తెలిపారు. సాగునీరు విడుదల చేసినట్లయితే రబి పంటను రైతులు వేసుకోవటం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే స్పందించి జిల్లా కలెక్టర్ ఫోన్లో మాట్లాడి రైతులకు సాగునీరు విడుద చేయాలని తెలిపారని నాయకులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ...రైతులు పంటల అవసరాల మేరకే సాగునీరు ను వినియోగించుకోవాలని, కాలువ సాగునీరు ను వృధా చేయవద్దని ఎమ్మెల్యే హెచ్చరించారు. కలిసిన వారిలో సర్పంచ్ ధనుంజయ్, మాజీ సర్పంచ్ లు జావిద్, సురేందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఒడ్డెక్క మోహన్,గంగారం,సాయిలు, గంగరాజు,నాని, సాయిలు, పఠాన్ తదితరులు ఉన్నారు.

# లక్కోరాలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య వేల్పూర్**

లక్కోర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లో 2004-05 విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం రోజున అనిల్ బంకెట్ హాల్ లక్కోర లో ఘనంగా ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘునాథ్, సురేందర్, నంద మేడమ్, కృష్ణాస్వామి, రమేష్, నూరోద్దీన్ ఉపాధ్యాయులు హజరు అయ్యారు.ఈ కార్యక్రమాన్ని అనిల్, రాజారాం, ప్రసూన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ ముంబాయి వారు నిర్వహించారు. ఎన్నో సంవత్సరాల విరామం తర్వాత మళ్లీ ఒక్కచోట చేరిన స్నేహితులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పాఠశాల జీవితం నాటి అనుభవాలు, ఉపాధ్యాయులతో



గడిపిన మధుర క్షణాలు, తరగతి గదుల్లో జరిగిన చిన్నచిన్న సంఘటనలు, ఆటల మైదానంలో గడిచిన రోజులను గుర్తు చేసుకుంటూ ఆనందంగా చర్చించుకున్నారు. అప్పటి బాల్య స్నేహాలు ఇప్పటికీ చెరిగిపోని అనుబంధాలుగా కొనసాగుతున్నాయనడానికి ఈ సమ్మేళనం నిదర్శనంగా నిలిచింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ పార్టీ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చింది. ఆటపాటలు, సరదా కార్యక్రమాలతో సమ్మేళనం ఉత్సవంలా కొనసాగింది. ఉద్యోగాలు, కుటుంబ బాధ్యతలతో నిత్య జీవనంలో బిజీగా ఉన్నప్పటికీ, ఈ రోజున అందరూ ఒకే కుటుంబ సభ్యుల్లా కలిసి కొద్ది సేపు గడపడం విశేషంగా మారింది. స్నేహితుల మధ్య పరస్పర సహకారం, ఐక్యత, మానవ సంబంధాల విలువలను గుర్తు చేసేలా ఈ సమ్మేళనం సాగింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి సమావేశాలను తరచుగా నిర్వహిస్తూ స్నేహబంధాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచే మధుర జ్ఞాపకంగా మిగిలిందని పాల్గొన్న విద్యార్థులు తెలిపారు.

# చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు

**- ఏఎస్పీ**

**సూర్య- బిక్కనూర్**



రానున్న సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాల కోసం చైనా మాంజను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని, ఏఎస్పీ చైతన్య రెడ్డి హెచ్చరించారు. సోమవారం జిల్లా కేంద్రంలో కిరాణా షాప్, జనరల్ స్టోర్ యజమానులతో సమావేశాన్ని నిర్వహించి వారికి అవగాహన కల్పించారు. పోలీస్ నిబంధనలను అతిక్రమించి ఎవరైనా చైనా మాంజాను విక్రయిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఆంజనేయులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ

**- పనులను ప్రారంభించిన గ్రామ సర్పంచ్**

**- మన్నె వెంకట్**

**సూర్య , నాగిరెడ్డి పేట్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మంజూరైన లబ్ధిదారులతో కలిసి నిర్మాణ పనులకు నాగిరెడ్డిపేట్ గ్రామ సర్పంచ్ మన్నే వెంకట్ భూమిపూజ చేశారు. మండలంలోని నాగిరెడ్డిపేట్ గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులైన ఆత్మకూరి శిరీష, నిర్మించుకోనున్న ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి సర్పంచ్ మన్నె వెంకట్, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ముగ్గు పోసి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...సకాలంలో ఇళ్లు పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న రూ. 5 లక్షల ఆర్థిక సాయం పొందాలని కోరారు.ఇల్లు లేని ప్రతీ కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ ఠాగూర్, నాయకులు సాయ గౌడ్, హనుమాన్లు, శ్రీను, వెంకటేశం, గ్రామ పంచాయతీ కార్యదర్శి కార్తీక్, గ్రామస్తులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యలు పరిష్కరిస్తున్న నాగిరెడ్డిపేట్ సర్పంచ్

**- పలు స్తంభాలకు వీధి దీపాల ఏర్పాటు**

**- రోడ్డు పక్కన పిచ్చి మొక్కల తొలగింపు**

**సూర్య , నాగిరెడ్డిపేట్**



మండలంలోని నాగిరెడ్డిపేట్ గ్రామానికి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసిన స్తంభాలకు వీధి దీ పాలు ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ మన్నే వెంకట్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై రాత్రివేళ లో దాదాపు ఏడాదికిపైగా కొన్ని స్తంభాలకు విధి దీపాలు వెలగకపోవడంతో, గ్రామ ప్రజలు అంధకారంలో నడుచుకుంటూ వెళ్తున్న, ప్రజలకు పాములు , ఇతర విష కీటకాలు రోడ్డుపై సంచరించి ప్రజలకు తీవ్ర ఆందోళన కలిగించాయని, ఈ సమస్యను గుర్తించి సోమవారం విద్యుత్ స్తంభాలకు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయించి సమస్యను పరిష్కరించినట్లు సర్పంచ్ వెంకట్ తెలిపారు. అనంతరం రోడ్డుకు ఇరువైపులో ఉన్న పచ్చిముక్కలను తొలగించామనీ తెలిపారు. గ్రామంలో ఎలాంటి సమస్య నెలకొన్న గ్రామ ప్రజలు తన దృష్టికి తీసుకువస్తే వెంటనే సమస్యలను పరిష్కరించి గ్రామ గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బాలాజీ, గ్రామ పంచాయత్ కార్యదర్శి కార్తీక్,గ్రామ మైనారిటీ అధ్యక్షుడు షకీల్,పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ


**సూర్య మాక్లూర్**



ఆలూరు మండలం డీకంపల్లి గ్రామంలో డ్రైనేజీ పనులకు సర్పంచ్ మచ్చర్ల చిన్నయ్య భూమి పూజ చేసి,కొబ్బరికాయ కొట్టారు. ఎస్సీ సబ్ ప్లాన్ 5 లక్షల నిధులతో డ్రైనేజీ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, నాణ్యతతో డ్రైనేజీ నిర్మించాలని సర్పంచ్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజేందర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్,వినోద్, పోశెట్టి, మధు, శేఖర్, గంగారెడ్డి, సాయిలు, రవి,సంతోష్, మల్లేష్,సురేష్,వార్డు మెంబర్లు, పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**సూర్య వేల్పూర్**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలం లక్కోరా గ్రామంలో ఏఎస్జీ ఫంక్షన్ హాల్ లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్రిస్మస్ పండగ శాంతి సందేశాన్ని తెలుపుతుందని ఈ సందర్భంగా క్రిస్మస్ సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రిస్టియన్ సోదరులకి ఎల్లవేళలా సోదర భావంతో కలిగి ఉంటుందని అన్నారు. ఇట్టి కార్యక్రమానికి బాల్కొండ నియోజకవర్గం క్రిస్టియన్ సోదరులు భారీ ఎత్తున హాజరయ్యారు. అనంతరం రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ ని ఘనంగా క్రిస్టియన్స్ సోదరులు సన్మానించారు. అలాగే వేల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సారెడ్డిని సన్మానించారు. ఇట్టి కార్యక్రమానికి ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు సర్పంచ్ లు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# మాజీ సర్పంచులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**సూర్య- బిక్కనూర్**



శాసనసభ సమావేశాల నేపథ్యంలో సోమవారం తెల్లవారుజామున బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా మాజీ సర్పంచులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు మాట్లాడుతూ తమకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు చెల్లించకుండా అక్రమంగా అరెస్టు చేసి రాష్ట్రంలో నిర్బంధ పాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో బిక్కనూర్ మాజీ సర్పంచ్ తునికి వేణు, అంతంపల్లి మాజీ సర్పంచ్ మధుమోహన్ రెడ్డి, బస్వాపూర్ మాజీ సర్పంచ్ మల్లేష్ మల్లారెడ్డి, గుర్జకుంట గ్రామ మాజీ సర్పంచ్ కందడి రమేష్ రెడ్డి ఉన్నారు .

# గురుకుల పాఠశాలలో ఐదో తరగతి ప్రవేశాలకు ఆహ్వానం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదో తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు కోరడమైందని, ప్రిన్సిపాల్ రఘు చెప్పారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఆసక్తి గల విద్యార్థులు జనవరి 21వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని, అలాగే ఆరవ తరగతి నుండి 9వ తరగతి వరకు పాఠశాలలో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి నిర్వహించే అర్హత పరీక్షకు కూడా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు స్థానిక గురుకుల పాఠశాలలో సంప్రదించాలని ఆయన వివరించారు.

# ప్రతిరోజు యోగ వల్ల అనారోగ్యాలు దూరం

**సూర్య- బిక్కనూర్**



విద్యార్థులు ప్రతిరోజు యోగా చేయడం వల్ల అనారోగ్య సమస్యలు దూరం అవుతాయని, అలాగే విద్యార్థులు దృఢంగా ఉంటారని, మండల ఆయుష్ వైద్యుడు వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల మరియు పాఠశాలలో విద్యార్థులకు యోగా శిక్షణ, మెలుకువలు నేర్పించారు. ప్రతిరోజు యోగాసనాలు చేయడం వల్ల ఉత్సాహవంతంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రఘు, వైస్ ప్రిన్సిపాల్ కిషన్, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ దేవలక్ష్మి, యోగ ఇన్ స్పెక్టర్ లు ప్రశాంత్, సంధ్య, కళాశాల అధ్యాపకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# మల్లికార్జున స్వామి ఆలయమునకు లక్ష రూపాయల విరాళం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి మల్లికార్జున స్వామి కళ్యాణ మండపం నిర్మాణానికి కొత్త దేవునిపల్లి పద్మశాలి సంఘం ప్రతినిధులు లక్ష రూపాయల విరాళమందించారు. ఈ మేరకు సోమవారం గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులకు విరాళాన్ని అందించారు. గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పేద, బడుగు, బలహీన వర్గాల శుభకార్యాల నిమిత్తం నిర్మిస్తున్న నూతన కళ్యాణ మండప భవన నిర్మాణానికి దాతలు విరాళాలు అందిస్తున్నట్లు గ్రామ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షుడు క్యాతం రామ్ చందర్, ప్రధాన కార్యదర్శి శ్రీగాధ అశోక్ మాట్లాడుతూ.. కళ్యాణ మండప నిర్మాణంలో తాము సైతం భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. గ్రామాభివృద్ధి కమిటీ చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో పాలుపంచుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గూడెల్లి గంగారాం,ప్రధాన కార్యదర్శి ద్యావరి నవీన్,ఉపాధ్యక్షులు డా.వంగ రాహుల్, నిట్టు లింగారావ్, నీలం రాజలిం గం,మోత్కూరి నరేష్, మాజీ సర్పంచ్ నిట్టు వెంకట్రావ్, మాజీ కౌన్సిలర్ పోలీస్ కృష్ణాజిరావు, గ్రామ పెద్దలు నీలం పెద్ద రాజులు, ఉరుదొండ రవి, కాసర్ల స్వామి,నీలం సుధాకర్, మార్కంటి స్వామి, గూడెల్లి రమణ, పద్మశాలి సంఘం ప్రతినిధులు, మరియు గ్రామ అభివృద్ధి కమిటీ తదితరులు సభ్యులు పాల్గొన్నారు.

## కేజ్ విల్స్ తో రహదారి పై ట్రాక్టర్ నడితే కఠిన చర్యలు తప్పవు

**-బాల్కొండ ఎస్సై కే శైలేందర్**

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండల పరిధిలో ట్రాక్టర్ కేజ్ వీల్స్ తో రహదారుల పై ప్రయాణించడం నిషేధించబ డినదని ప్రజలకు తెలియజేయడ మైనది.కేజ్ వీల్స్ వ్యవసాయ పనులకే పరిమితమై ఉండాల్సినవి. వాటితో రహదారులపై ట్రాక్టర్లు నడపడం వల్ల రోడ్లు దెబ్బతినడంతో పాటు, ఇతర వాహనదారులకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంది. అలాగే ట్రాఫిక్ నిబంధనలకు ఇది విరుద్ధం.అందువల్ల బాల్కొండ మండల పరిధిలో ఎవరై నా ట్రాక్టర్ కేజ్ వీల్స్తో రహదారులపై ప్రయాణిస్తే, వారిపై చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరి ంచడం జరుగుతుంది. ప్రజలు, రైతులు పోలీసు శాఖకు సహకరి ంచి, ట్రాక్టర్లకు రహదారులపై ప్రయాణించే సమయంలో వీల్స్ కి సేఫ్టీ బెల్ట్ లేదా సాధారణ టైర్లు మాత్రమే ఉపయోగించాలని సూచించడ మైనది. ఈ నిబంధనను అతిక్రమి ంచినట్లయితే జరిమానాతో పాటు ఇతర చట్టపరమైన చర్యలు తప్పవని తెలియజేయడమైనది అని ఎస్సై కే శైలేందర్ హెచ్చరించారు.

## చైనా మంజా విక్రాయిస్తే కఠిన చర్యలు


**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండల పరిధిలో చైనా మంజా ను అమ్మడం, నిల్వ చేయడం మరియు ఉపయోగిం చడం పూర్తిగా నిషేధించబడినదని ప్రజలకు తెలియజేయడమైనది. చైనా మంజా వలన మనుషులు, పక్షులు, పశువులు తీవ్రంగా గాయపడటంతో పాటు ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉంది. అలాగే ద్విచక్ర వాహనదారులకు ఇది అత్యంత ప్రమాదకరమైంది. పర్యావరణానికి కూడా ఇది తీవ్రమైన హానిని కలిగిస్తుంది.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చైనా మంజా అమ్మకం మరియు వినియోగం చట్టవిరుద్ధం. బాల్కొండ మండల పరిధిలో ఎవరైనా చైనా మంజాను అమ్మినా, వాడినా లేదా నిల్వ చేసినా, వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మరియు చైనా మాంజ సీజ్ చేయబడుతుందని హెచ్చరించడం జరుగుతుంది.తల్లిదండ్రులు తమ పిల్లలకు చైనా మంజా వాడకూడదని అవగాహన కల్పించాలని, అలాగే వ్యాపారులు ఇటువంటి నిషేధిత వస్తువుల విక్రయానికి దూరంగా ఉండాలని పోలీసు శాఖ విజ్ఞప్తి చేస్తోంది.ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించి, సురక్షితమైన పండుగలను జరుపుకోవాలని కోరడమైనది అని బాల్కొండ ఎస్సై కే శైలేందర్ తెలిపారు.

## ప్రభుత్వ సలహాదారులు,ఎమ్మెల్యేను కలిసిన సర్పంచ్

**సూర్య రెంజల్**



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని కళ్యాపూర్ సర్పంచ్ రెమ్మ భానుచందర్ మరియు వార్డు సభ్యులు కలిశారు. సోమవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి,సన్మానం చేపట్టారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో సర్పంచ్ గా గెలుపొందడంతో ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారుని కలిసినట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామ అభివృద్ధికి నిధులను మరియు సహకారం అందించాలని కోరారు.ఆయన వెంట వార్డ్ సభ్యులు లవన్ కుమార్, ఇస్మాయిల్, రాజేష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు

## కలెక్టర్ కు పిర్యాదు

**సూర్య బాల్కొండ / ముప్కాల్**



ముప్కాల్ మండల కేంద్రంలో దాదాపు150 ఇండ్లకు పైగా (ఇంటి నంబర్లు) ఆన్ లైన్ లో పోరాబాట్లు (మార్పులు చేర్పులు) జరిగిన విషయంను జిల్లా ప్రజావాణిలో జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ ఆఫీసర్ దృష్టికి తీసుకెళ్లినట్లు సర్పంచ్ కొమ్ముల సాయవ్వ తెలిపారు. ఇరువురిని కలిసి సమస్యను పరిస్కారం చేయాలని తోటి వార్డు సభ్యులతో కలిసి కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బ్రమ్మదండి చిన్నయ్య, వార్డ్ సభ్యులు దినేష్, మయూర్, పోశెట్టి, శాంతి, అంజలి, అరుణ, అక్షిత, సర్పంచ్ భర్త కొమ్ముల శ్రీనివాస్ తదితర వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో
# నేడే ఉత్తర ద్వార దర్శనం

**-సిద్ధి వంశీయుల పరివారం**

**సూర్య ఎల్లారెడ్డి**



జిల్లాలోని పలు వైష్ణవ ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా మంగళవారం దేవతామూర్తులను ఉత్తర ద్వార దర్శించుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అందులో భాగంగా ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని వేణుగోపాల స్వామి దేవాలయం ను అందంగా ముస్తాబు చేస్తున్నారు ఆలయ ధర్మకర్తలు సిద్ధి వంశీయుల పరివారం వేణుగోపాల స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశిని ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తలు సోమవారం తెలిపారు . విష్ణుమూర్తి వేణుగోపాల స్వామి అవతారంతో వెలసిన దేవాలయం అని అన్నారు ఈ ఆలయంలో వేణుగోపాల స్వామిని దర్శించుకునేందుకు మంగళవారం ఉత్తర ద్వార దర్శనం ఉంటుందని ఈ ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనం ఇస్తాడన్నారు. ఉత్తర ద్వార దర్శనంతో సర్వపాపాలు తొలుగుతాయన్నారు. గర్భాలయంలో కృష్ణుడి అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తాడన్నారు. దీనికి సంబంధించిన భక్తులు అధిక సంఖ్యలో భక్తులు స్వామిని ఉత్తర ద్వార దర్శనం ద్వారా దర్శించుకోవాలన్నారు. భక్తులకు ఎలాంటి అసౌక ర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని సిద్ధి వంశీయులు తెలిపారు

## ఇందూర్ తిరుమలలో ఉత్తర ద్వారా దర్శనం

**సూర్య మోపాల్**



మోపాల్ మండలంలోని నర్సింగ్ పల్లి లో గల ఇందూర్ తిరుమల ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారా దర్శనం ఏర్పాటు చేసినట్లు ప్రముఖ సినీ నిర్మాత, ఆలయ చైర్మెన్ దిల్ రాజ్ ఓ ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 5గంటలకు స్వామి వారి పల్లకీ సేవ, ఉదయం 6గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు స్వామివారి వైకుంఠ ద్వారా దర్శనం, రాత్రి 9.30గంటలకు స్వామి వారి విశేష ఏకాంత సేవ ఉంటుందన్నారు. పూజా కార్యక్రమల్లో భక్తులు పాల్గొని స్వామి వారి అనుగ్రహం పొందాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన వార్డు సభ్యుడు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని తొమ్మిదవ వార్డ్ సభ్యుడు గజ్జె వేణు కుమార్ సోమవారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరాడు. ఈ సందర్భంగా గజ్జె వేణు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విధానాలు, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అందే దయాకర్ రెడ్డి, ఆలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షుడు తాటిపాముల లింబాద్రి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్, ఉప సర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ భూమయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, ఆలయ కమిటీ డైరెక్టర్ నీల ఆంజనేయులు, పార్టీ నాయకులు రాజబాబు గౌడ్, సాజిద్, కర్నాల శీను, నర్మూల రామచంద్రం ఉన్నారు

## గ్రామ సమస్యల పరిష్కారానికి సహకరించాలి

**సూర్య రెంజల్**



గ్రామంలోని ఉన్న సమస్యల పరిష్కరించడంలో సిబ్బంది సహకరించాలని సర్పంచ్ లచ్చవార్ సుహాసిని నితిన్ అన్నారు. సోమవారం రెంజల్ మండలంలోని సాతాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో పాలకవర్గ సభ్యులతో మరియు సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి మహబూబ్ ఆలీ తోపాటు, పంచాయతీ సిబ్బందికి, పారిశుద్ధ కార్మికులకు సన్మానం చేపట్టారు. గ్రామంలో ఉన్న త్రాగునీటి, మురికి కాలువలు, సీట్ లైట్లు మరియు ఇతర సమస్యలపై పరిష్కారం చేసే మార్గంలో సహకరించి గ్రామ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని సర్పంచ్ సూచించారు. గ్రామంలో ఎక్కడైనా సమస్యలు ఉంటే సర్పంచ్ దృష్టికి నేరుగా తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నితిన్, అశోక్, కంప్యూటర్ ఆపరేటర్ మంగు,సిబ్బంది అబ్బయ్య, పోశెట్టి, నవీన్, కృష్ణ, షబ్బీర్, సాబీర్, రేఖ, తదితరులు ఉన్నారు.

## పలు కుటుంబాలకు పరామర్శ

**సూర్య,భీంగల్**



భీంగల్ పట్టణ కేంద్రంలో పలు కుటుంబాలను ఏం.జే హాస్పిటల్ అధినేత,చేయూత స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డా.మధు శేఖర్ పరామర్శించారు. శ్రీ లక్ష్మి నరసిం హ స్వామి (లింబాద్రి గుట్ట) ధర్మకర్త నంబి లింబాద్రి ఇటీవల మర ణించారు వారి కుటుంబాన్ని పరామర్శించారు.అలాగే మున్సిపల్ జవాన్ గుర్రం రాజన్న ఇటీవల గుండెపోటుతో మరణించారు.వారి కుటుంబాన్ని పరామర్శించారు.డీలర్ సుధాకర్ వల్ల అమ్మ ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని కూడా పరామర్శించి, అలాగే చెప్పాలా సాయన్న ఇటీవల మర ణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాల భగత్,మాజీ కౌన్సిలర్లు నర్సయ్య,సతీష్, చెప్పాలా గంగాధర్, జేజే నర్సయ్య,పర్స అనంత రావు,పర్స నవీన్, భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## త్రుటిలో తప్పిన ప్రమాదం

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ ముందర సోమవారం మర్రి కొమ్మ విరిగిపడి ఒకరు ప్రాణపాయస్థితి నుండి బయట పడ్డారని గ్రామస్థులు తెలిపారు. స్థానికులు చెప్పిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి రాత్రి 8 గంటల ప్రాంతంలో ఐలాపూర్ గ్రామానికి చెందిన మేకల రాములు తన ద్విచక్ర వాహనం స్ప్లెండర్ బైక్ పై రహదారి మీదుగా బస్టాండ్ వైపు వెళుతుండగా ఇతని ముంగట వెళ్తున్న లారి మర్రి కొమ్మకు తాకడంతో మర్రి కొమ్మ విరిగి వెనకాల ద్విచక్ర వాహనం పై వస్తున్న అతని పై పడే క్రమంలో అతను బండి పైనుడి ప్రక్కన దుంకి ప్రాణపాయస్థితి నుండి తప్పించుకున్నాడు. అతని ద్విచక్ర వాహనం పై పడడంతో వాహనం పూర్తిగా దెబ్బతిన్నది.

# మద్యం వద్దురా.. జీవితం ముద్దురా

## - అవగాహన మానవహారం

**సూర్య కామారెడ్డి టౌన్**




సోమవారం రోజున కామారెడ్డి జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆవరణంలో సోషల్ వర్క్ విభాగం ఆధ్వర్యంలో మద్యం వద్దురా జీవితం ముద్దురా....! అనే అంశం పై మానవహారం నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే కిష్టయ్య పాల్గొని మాట్లాడుతూ.. డిసెంబర్ 31 కాలమానిక సంవత్సర ముగింపు.. పురస్కరిం చుకొని పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించుకు ంటూ.. ముఖ్యంగా సమాజంలో ఉన్న యువత, విద్యార్థులు, మద్యం మత్తుకు, మాదకద్రవ్యాలకు, అలవాటు పడి వారి జీవితాల పైన నియంత్రణ కోలిపోయి, జీవితాంతం శిక్ష అనుభవిస్తున్నారని, మత్తు అంటే ఆనందం కాదని, ప్రమాదపు అంచున నిల్చడమే అని, ఇలాంటి వాటికి బానిస అయిన వాళ్లు, తమ జీవిత ఆశయాన్ని నెరవేర్చు కోకపోవడమే కాకుండా, వాళ్ల తల్లిదండ్రుల తీరనీ శోకానికి కారణం అవుతున్నారని అన్నారు. అదేవిధంగా మత్తు అంటే సరదా కాదని, అనారోగ్యాన్ని కొనితెచ్చుకునే వరద, అని... ఈ కొత్త సంవత్సరం నుంచైనా జీవితంలో కొత్త కొత్త లక్ష్యాలను పెట్టుకొని వాటిని సాధించడానికి మంచి మార్గంలో వెళ్లి ఉన్నత స్థానంలో ఉండాలని యువతకు వారు మార్గ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్క్ విభాగపు అధ్యాపకులు డా. జి. రమేష్, డా. పి. బీ. సత్యం, డా. బాలాజీ. డా. మల్లేశం, మరియు సోషల్ వర్క్ విద్యార్థులు, డిగ్రీ విద్యార్థు, ఎన్సిసి విద్యార్థులు, పాల్గొని విజయవంతం చేశారు.

# పశు పోషకులు నట్టల నివారణ మందులను తప్పనిసరి వేయించాలి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



గ్రామంలోని గొర్రెల, మేకల పశు పోషకులు నట్టల నివారణ మందులను జీవాలకు వేయిం చాలని కాల్వ శ్రీరాంపూర్ సర్పంచ్ బంగారి రమేష్ అన్నారు. సోమవారం మండల కేంద్ర మైన కాల్వ శ్రీరాంపూర్ లో గ్రామ సర్పంచ్ బంగారి రమేష్ ఆధ్వర్యంలో మేకల, గొర్ల నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నట్టల ప్రభావంతో జీవాలకు అనారోగ్యం వస్తుందని నివారణ మందులు వాడడంతో పాటు సంపదకు భద్రత కలుగుతు ందన్నారు. నట్టల ప్రభావంతో జీవాల ఆరోగ్యం దెబ్బతిని ఉత్పత్తి తగ్గే ప్రమాదం ఉందని, జీవాలు ఆరోగ్యంగా ఉండడమే కాకుండా రైతులకు కలిగే ఆర్థిక నష్టం గణనీయంగా తగ్గుతుందని పశు పోషణతో ఉత్పత్తి పెరుగుతుందని వారు తెలి పారు. పశువుల ఆరోగ్య పరిరక్షణకు నివారణ చర్యలు ఎంతో అవసరమని ఇటువంటి కార్యక్ర మాలు పెంపకదారులకు ఉపయోగకరం గా ఉంటాయన్నారు. మండల పశు వైద్యాధికారి గండు సురేష్ మాట్లాడుతూ నట్టల ప్రభావంతో జీవాల ఆరోగ్యం దెబ్బతిని ఉత్పత్తి తగ్గే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఈనెల 23 నుంచి ప్రారంభమైన నట్టల నివారణ కార్యక్రమం 10 రోజులపాటు కొనసాగుతుందని మండలం లోని అన్ని గ్రామాలలో నట్టలమందు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ గండు సురేష్, సర్పంచ్ బంగారి రమేష్, ఉప సర్పంచ్ గోలి సుధాకర్, వార్డ్ సభ్యులు సొన్నాయి టెంకం అనిత - అన్వేష్ , కొంతం సంధ్య- మధుకర్, కానుగంటి రాజేందర్, సిబ్బంది రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన" కాప్రి గోల్డ్ బ్యాంకు " ను ప్రారంభించిన టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**సూర్య కామారెడ్డి టౌన్**



సోమవారం రోజున కామారెడ్డి పట్టణంలోని సిరిసిల్ల రోడ్లో గల నూతన కాప్రిగోల్డ్ లోన్ బ్యాంకును ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారం భించిన,టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ,కామారెడ్డి పట్టణ తాజా మాజీ కౌన్సిలర్లు, పంపరి శ్రీనివాస్, నిమ్మ విజయకుమార్ రెడ్డి,ఊర్దొండ రవి, పిడుగు సాయిబాబు, చాట్ల వంశీ, రంగ రమేష్ గౌడ్, బల్ల శ్రీనివాస్, కిరణ్, పండు శ్రీకాంత్, క్యాప్రీ గోల్డ్ లోన్ బిజినెస్ హెడ్ రాఘవేంద్ర గారు జోనన్ మేనేజర్ పటాన్ గారు క్లస్టర్ మేనేజర్ సురేందర్ గారు ఏరియా మేనేజర్ నాగరాజు గారు మరియు బ్రాంచ్ మేనేజర్ సందీప్ కుమార్ నార్ల గారు పాల్గొనడం జరిగింది.

## జిల్లాస్థాయి వంటల పోటీలో శ్రీరామ్ కు ప్రధమ బహుమతి

**సూర్య,లింగంపేట్**




లింగంపేట్ మండల కేంద్రానికి చెందిన ఎన్వర్ శ్రీరామ్ జిల్లాస్థాయి వంటల పోటీలో ప్రధమ బహుమ తిని పొందారని లింగంపేట్ మండల విద్యాధికారి షౌకత్ అలి తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన వంటల పోటీల్లో లింగంపేట్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఎన్వర్ శ్రీరామ్ కు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం లో నిలిచినందుకు జిల్లా విద్యాధికారి రాజు చేతుల మీదుగా 1500/- రూపాయల ప్రైజ్ మనీ అందుకున్నారన్నారు. ఆయనను ఉపాధ్యా బృందం,పలువురు అభినందించారు.

## అధికారులను సన్మానించిన ఆర్గోండ సర్పంచ్ ఎర్ర విక్రాంత్ రెడ్డి

**సూర్య రాజంపేట**



మండలంలోని ఆర్గోండ సర్పంచ్ ఎర్ర విక్రాంత్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు కలిసి మండలాధికారులైన తహసీల్దార్ జానకి, డిప్యూటీ తాసిల్దార్ సంతోష, ఎస్సై రాజులను సోమవారం కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎర్ర విక్రాంత్ రెడ్డి మాట్లాడుతూ.. కొత్తగా పాలకవర్గం ఏర్పడిన సందర్భంగా అధికారులను సన్మానించడం జరిగింద ని, ప్రభుత్వ పథకాలు అమలులో అధికారుల సహాయ సహకారాలతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తానని తెలిపారు. అధికారులతో మంచి సత్సంబంధాలు పెంపొందించుకొని గ్రామం అభివృద్ధి చెందడానికి వేగవంతంగా కృషి చేస్తానన్నారు. అనంతరం అధికారులు శాంతి భద్రతలు, రెవెన్యూ విషయాలపై పాలకవర్గ సభ్యులతో చర్చించారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన కంచర్ల సర్పంచ్

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని కంచర్ల గ్రామ సర్పంచ్ అరుణ స్వామి యాదవ్ సోమవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన అరుణ స్వామి గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి,పార్టీ నాయకులు ఉన్నారు

## డిపో మేనేజర్ ను కలిసిన సర్పంచ్

**సూర్య బీబీపేట్**




సోమవారం నాడు కామారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ కార్యాల యం లో మేనేజర్ పి. దినేష్ కుమార్ ను బీబీపేట్ సర్పంచ్ ఎదుల్ల సద్విక సాయి నాథ్ కలసి బీబీపేట్ నుండి రాంరెడ్డి పల్లి కు బస్సు సౌకర్యం కల్పించి నందుకు కృతజ్ఞత తెలిపారు. అనంతరం మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. బీబీపేట్ నుండి హైదరాబాద్ కు వయా రామాయంపేట్ మీదుగా బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రజల సౌకర్యాలు మేరకు ఉప్పర్పల్లి, ఇస్సానగర్ గ్రామ ప్రజలకు సౌకర్యం ఉంటుందని సూచిం చారు. అంతేకాకుండా కామారెడ్డి నుండి బీబీపేటకు రాత్రి 7.30 నుండి 9.30 బస్సు సర్వీసును వేయాలని కోరారు. డిపో మేనేజర్ సానుకూ లంగా స్పందించారని తెలిపారు.

## నీటి విడుదల కోసం వినతి పత్రం

**సూర్య బీబీపేట**



మండలం కేంద్రం లో పెద్ద చెరువు పూర్తిస్థాయిలో నిండి నందున రైతుల కోరిక మేరకు యాసంగి పంటకు నీటి విడుదల కోసం ఇరిగేషన్ దోమకొండ, బీబీపేట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రవళిక కు స్థానిక సర్పంచ్ ఎదుల్ల సద్విక సాయినాథ్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## సర్పంచులను ముందస్తు అరెస్ట్

**సూర్య బీబీపేట**




బీబీపేట్ మండలంలో సోమవారం నాడు సర్పంచ్ సమస్యల కొరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమనికి ముందస్తు చర్యగా బీబీపేట్ మాజీ సర్పంచ్ తేలు లక్ష్మీ సత్యనారాయణ, సీతారాంపల్లి సర్పంచ్ నాంపల్లి లను ఉదయం ముద్దస్తూ అరెస్ట్ చేసి స్థానిక బీబీపేట పోలీస్ స్టేషన్ కు తరలించారు. వారు మాట్లాడుతూ గత తెలంగాణ ప్రభుత్వం లో చేసినటువంటి పనులకు గాను డబ్బులు రాకపోవడంతో ఈరోజు సర్పంచ్ ఫోరం పిలుపుమేరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం ఉన్నందున మమ్ములను ఉదయం అరెస్టు చేయడం జరిగింది.